batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

25 మార్చి 2026
బుధవారం

## ఎస్సై వెంకటేశ్వర్లు రిమాండ్

సిద్దిపేట్, బతుకమ్మ :పట్టుకున్న ఇసుక లారీని విడిచి పెట్టేందుకు 20 వేలు లంచం తీసుకున్న ఎస్సై వెంకటేశ్వర్లును అవినీతి నిరోధక శాఖాధికారులు అరెస్టు చేశారు. సిద్దిపేట 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లను అదుపులోకి తీసుకొని ఏసీబీ అధికారులు రిమాండ్ కు తరలించారు. ఎస్సై వెంకటేశర్లు 15 వేలు యూపిఐ పేమెంట్ ద్వారా లంచం తీసుకున్నట్టు రుజువైందన్నారు. ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో పని చేసిన ఎస్సై వెంకటేశ్వర్ల పై గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి.






## కష్టం కడుతున్నాం...

# మేం చెప్పిందే వేదం

మార్కెట్ యార్డులో కమిషన్ ఏజంట్ల హవా

రైతుల పసుపు చోరీ వెనుక ఉండేది వారే . . . కొనుగోలు చేసేది వారే

చోరీ జరిగిన వ్యాపారులపై చర్యలకు పాలకవర్గానికి వణుకు

చోరీ సొత్తును కొనుగోలు చేసిన వారిపై చర్యలకు వెనుకడుగు



నిజామాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు రైతులకు రక్షణ లేకుండాపోయింది. దేశంలోనే పేరెన్నిక కలిగిన ఈనామ్ వ్యవస్థ కలిగిన పసుపు మార్కెట్ యార్డులో దొంగలు పడుతున్నారు. ప్రధానంగా రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లైసెన్స్ లు కలిగిన ట్రేడర్లు, కమిషన్ ఏజంట్లు వారి సరుకులను చోరి చేస్తున్నారు. మార్కెట్ యార్డులో ముందస్తు ఒప్పందం ప్రకారం ఆడ్తి దుకాణాల ద్వారా విత్తనాలు, ఎరువులు, రుణాలు తీసుకున్న రైతులు వారికే పసుపు విక్రయించాలనే అంతర్గత ఒప్పందం ఉంటుంది. దానిని ఆసరాగా చేసుకుని రైతులు తాము పండించిన సరుకులను ధర్మకాంట (వే బ్రిడ్జి)లలో తూకం వేయకుండానే వ్యాపారులను, కమిషన్ ఏజంట్లను నమ్మి సరుకులను మార్కెట్ యార్డుకు తరలిస్తున్నారు రైతులు. అక్కడే రైతుల అవసరాలను, సమయాన్ని పరిగణలోకి తీసుకుని తమకు కేటాయించిన స్థలంలో సరుకులను ఉంచి మద్దతు ధర వస్తుందని నమ్మించి సరుకులను చోరి చేసే పరిస్థితి యార్డులో నెలకొంది. ప్రతి దుకాణాదారుడికి అనుబంధంగా ఉండే హమాలీ, చాటా కార్మికుల ద్వారా తొలుత చాటలలో లేదా ఏకంగా ముల్లెలలోనే అదీ కుదిరితే సింగిడిలను (సంచులను) మాయం చేస్తున్నారు. 02

జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో

## కొనసాగేనా ?

### జీవన్ రెడ్డితో పీసీసీ చీఫ్, ఎఐసీసీ కార్యదర్శి బేటి

### కేసీ వేణుగోపాల్ హామీ ఎమైందన్న జీవన్ రెడ్డి

జగిత్యాల, బతుకమ్మ :సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి తాట పర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ వీడను న్నారని, ఈ నేల 25న తన అను చరులతో సమావేశం కావడంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అప్రమ త్తమైంది. మం గళవారం జగి త్యా ల పట్టణంలో మాజీ మంత్రి కాం గ్రెస్ సీనియర్ నాయ కులు జీవన్ రెడ్డి నివాసంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, విప్ అది శ్రీనివాస్ లు బేటి అ య్యారు. తన నివాసానికి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కు మార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచి న్ సావం త్,విప్ అది శ్రీనివాస్ ఎదురెళ్లి స్వాగతం జీవన్ రెడ్డి స్వాగ తం పలికారు. పార్టీ అంతర్గత పరిణా మాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధా న్యత సంతరించుకుం ది. కాం గ్రెస్ లో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన జీవన్ రెడ్డి లాంటి వ్యక్తిని పార్టీ వదులుకోదనీ చెప్పారు. కానీ జీవన్ రెడ్డి మా త్రం కాంగ్రెస్ అగ్ర నాయకత్వం బుజ్జగిం పులకు దిగివచ్చినట్లు కని పించ లేదు. ఆయన మీడియా ముం దుకు వచ్చి ఎఐసీసీ నేత కేసీ వేణు గోపాల్ ఇచ్చిన హామీ లకు దిక్కు లేదని, కోత్త హామీలు ఏ మిటని రూస రూసలాడారు.

ఈ నేపథ్యం లో బుద వారం పార్టీ క్యా డర్ తో మీటింగ్ ఖాయమేనని చె ప్పాలి. కాంగ్రెస్ పార్టికి జీవన్ రెడ్డి షాక్ ఇవ్వడం ఖాయమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



ఆలయాలలో చోరీలకు పాల్పడుతున్న

### అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు



భిక్కనూర్, బతుకమ్మ :కామారెడ్డి జిల్లాలో ఆలయాలలో వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగల మూఠా సభ్యులను అరెస్టు చేసినట్లు కామారెడ్డి ఎఏస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ... ఈ నెల 23న భిక్కనూర్ గ్రామానికి చెందిన పూజారి ఉదయం వేళ గుడి తెరిచి చూడగా ఆలయంలో పంచలోహ అమ్మవారి విగ్రహంతో పాటు రెడిమెడ్ ఆభరణాలు చోరీకి గురయ్యాయని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. 02

బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని

## సందర్శించిన కలెక్టర్



02

మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటాం

ఓ.పీ సేవలను మరింతగా పెంపొందించాలని ఆదేశం

### రుద్రూర్‌లో ఆర్టీసీ - బస్సు, లారీ ఢీకొని రోడ్డు ప్రమాదం



బస్సు లారీ డ్రైవర్‌తో సహా 20 మందికి తీవ్ర గాయాలు

సంఘటన స్థలాన్ని పరిశీలించిన నిజామాబాద్ సిపి సాయి చైతన్య

02

